క్లుప్తంగా

ఇంటింటికీ మొక్కల పంపిణీ

మాగనూర్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. గురువారం మండలంలోని కోత్తపల్లిలో సర్పంచ్ తిమ్మప్ప ఆధ్వర్యంలో ప్రతిఇంటికీ ఆరు మొక్కలు చొప్పున పంపిణీచేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు విరివిగా మొక్కలు పెంచి హరిత హారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఫీల్డ్‌అసిస్టెంట్ శంకర్, తాయప్ప, పంచాయతీ కార్యదర్శి కిషోర్ పాల్గొన్నారు.

నర్సన్‌గౌడ్‌కు సన్మానం

మరికల్: బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన నర్సన్‌గౌడ్‌ను గురువారం మండల పార్టీ నాయకులు సన్మానించారు. భవిష్యత్ పార్టీ పటిష్టతకోసం మరిన్ని పదవులు చేపట్టాలని వారు ఆకాక్షించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వేణు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రేపు జెడ్పీకార్యాలయం ఎదుట నిరసన

నారాయణపేట రూరల్: రాష్ట్రశాఖ పిలుపుమేరకు 5న జిల్లాకేంద్రంలోని జెడ్పీకార్యాలయం ఎదుట నిరసనకు ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలిరావాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప కోరారు. గురువారం ఎమ్మార్సీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న అన్నిరకాల జీపీఎఫ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, జీపీఎఫ్ బిల్లులపై ఉన్న ఆంక్షలు తొలగించాలని, ఉద్యోగి పదవీవిరమణనాడే పూర్తి జీపీఎఫ్‌నే ఏకకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో దేవేందర్, గజలప్ప, దశరథ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

కోస్గి: హాత్ సే హాత్ జోడోపాదయాత్ర పేరుతో గురువారం గుండుమాల్ మండల పరిధిలోని సారంగరావుపల్లిలో కాంగ్రెస్‌నాయకులు పర్యటించి ఇంటింటి ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి పాలనను వివరిస్తూ కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు సురేష్‌రెడ్డి, తుడుం శ్రీనివాస్, నర్సింహులు, వెంకట్రామ్‌రెడ్డి, మల్‌రెడ్డి, భానునాయక్ పాల్గొన్నారు.

కార్మిక గర్జన పోస్టర్ విడుదల

కృష్ణా: నేడు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న కార్మికగర్జన పోస్టర్‌ను గురువారం మండలంలోని టైరోడ్డులో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుట్టో మాట్లాడుతూ.. కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో తాయప్ప, నరేష్, హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

నర్వ: కార్మిక సమస్యల సాధనకోసం చేపట్టిన చలో హైదరాబాద్ కార్మికగర్జన సభకు తరలిరావాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు అరుణ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. కనీస వేతనాలు 5జీఓలను గెజిట్ చేయాలన్నారు. మిషన్‌భగీరథ, లిఫ్ట్‌ఇరిగేషన్ కార్మికులకు జీఓ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మద్దూరు: హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో నేడు చేపట్టే కార్మిక గర్జన పోస్టర్‌ను గురువారం ప్రజాసంఘాల నాయకులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. కార్మిక సమస్యల సాధనకై హైదరాబాద్‌లో సమ్మెచేపట్టినట్లు అన్నిరంగాల కార్మికులు పాల్గొనాలని సూచించారు. నాయకులు కొండనర్సింహులు, అశోక్, అంజిలయ్య, ఆంజనేయులు, భీములు, మహిపాల్, చిన్నమ్మ పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి రూ. 25 వేల విరాళం



ఊట్కూర్: మండల కేంద్రంలోని వీరబద్రేశ్వర ఆలయ ప్రహరీ నిర్మాణానికి గురవారం పేరపళ్లగ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు రామకృష్ణ రూ. 25 వేల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం కమిటీ సభ్యులకు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజ్ కమిటీ సభ్యులు సజ్జన్ నీల్‌రాజ్, సురేశ్‌లింగం, నాగభూషణం, అవుటి బస్వరాజ్, ప్రభులింగం పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల పరిశీలన

కోస్గి: మండల పరిధిలోని చెన్నారం ప్రాథమిక పాఠశాలను గురువారం కాంప్లెక్స్ జీహెచ్‌ఎం రాములు, సీఆర్పీ జియోద్దీన్ పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో అమలు చేస్తున్న 45రోజుల వెలుగు అభ్యసమిత్ర కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకోసం అమలు చేస్తున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. కార్యక్రమంలో ఉన్నత ఫలితాలు సాధించేందుకు తీసుకోవాల్సిన అంశాలపై హెచ్‌ఎం, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాల హెచ్‌ఎం అన్నపూర్ణతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

రైతుబాంధవుడు కేసీఆర్



ఊట్కూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

నర్వ: రైతుల కష్టాలనెరిగి..రైతులకోసం రుణమాఫీ చేపట్టిన సీఎం కేసీఆర్ రైతుబాంధవుడని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని సాహసాన్ని చేసి రైతులకు ఇచ్చినమాట ప్రకారం రుణమాఫీ చేపట్టారన్నారు. దేశానికి వెన్నముక్కగా నిలిచిన రైతన్నల ఆత్మగౌరవాన్ని నిలబెడుతున్న కేసీఆర్‌కు రైతులు నిరాజనం పడుతున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ జయరాములుశెట్టి, జెడ్పీటీసీ గౌనిజ్యోతి, వీణావతి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మన్న, మండ్ల చిన్నయ్య, నాయకులు కిరణ్‌ప్రకాష్‌రెడ్డి, దండు అయ్యప్ప, శంకర్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మక్తల్: కేసీఆర్ రైతులకు రుణమాఫీ ప్రకటించడంపై గురువారం మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా బీఆర్‌ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహగౌడ్, మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, అన్వర్, మఠం రాధిక అమరేందర్‌రెడ్డి, లక్ష్మణ్, నర్సింహయాదవ్, ఈశ్వర్‌యాదవ్, నేతాజీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్: రైతు సంక్షేమమే ప్రభుత్వధ్యేయమని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం రైతులకు రుణమాఫీ ప్రకటించడంతో గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతు రుణమాఫీ కోసం రూ.19 వేల కోట్లు విడుదల చేసిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి, జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, ఎల్లాగౌడ్, బాల్‌రెడ్డి, అనిల్ కుమార్‌రెడ్డి, సురేశ్, కతలప్ప, రాంరెడ్డి, శివరాములు, నర్సింహారాజు, మహేశ్ పాల్గొన్నారు.

మాగనూర్: కేసీఆర్ రైతుల రుణాన్ని మాఫీప్రకటించడంతో గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చేతులమీదుగా కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ముచ్చటగామూడోసారి ముఖ్యమంత్రి పీఠం అధిష్టించేవరకు బీఆర్‌ఎస్‌వెంటే ఉంటామని తమ మనోభావాన్ని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్ : రైతులకు రూ.లక్ష రుణమాఫీని ప్రకటించడంపై హర్షంవ్యక్తం చేస్తూ గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అప్పక్‌పల్లి, చిన్నజట్రం గ్రామాల్లో ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. రైతుల కోసం సీఎం కేసీఆర్ ఎన్నో పథకాలు తీసుకొచ్చారని, తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల సర్పంచ్‌లు వెంకటమ్మ, రాములు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి



మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న బాలకిష్టారెడ్డి

మక్తల్: నియోజకవర్గ అభివృద్ధికి శాయసక్తుల కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తామని బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకిష్టారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో ద్వారక పంక్షన్‌హాల్‌లో నిరుపేద మహిళలకు దాదాపు 800మందికి ఉచిత కుట్టుమిషన్‌లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. తను పుట్టిన గడ్డ ప్రజలకు సేవ చేయాలనే తపన ఉందని, విద్య, వైద్యం ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటామని తెలిపారు. హైదరాబాద్‌లో రియల్‌స్టేట్ రంగంలో బీకేఆర్ ఫౌండేషన్‌నుంచి 30వేల మందికి ఉపాధికల్పించామన్నారు. బీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో మక్తల్, మాగనూర్, కృష్ణ, నర్వ, ఊట్కూర్ అమరచింత, ఆత్మకూర్ మండలాల్లోని గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో పీఠాధిపతి పంచమ సిద్ధలింగ మహస్వామి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, రిటైర్డ్ సాయిరెడ్డి దంపతులు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్‌గౌడ్, గడ్డంపల్లి హన్మంతు, మానసిక నిపుణుడు గంపనాగేశ్వర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పావని, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ దయానంద్, సూర్యనారాయణ గుప్తా, రాజుల ఆశిరెడ్డి పాల్గొన్నారు.

తల్లిపాలే ఆరోగ్యరక్ష



మాగనూర్: పుట్టిన బిడ్డకు తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యరక్ష అని, తల్లిపాలతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని అంగన్‌వాడీ టీచర్ సునిత అన్నారు. గురువారం మండల కేంద్రంలో అడవిసత్యారం, మందిపల్లి అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహించిన తల్లిపాలవారోత్సవాల కార్యక్రమం నిర్వహించి, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం తిమ్మప్ప, అంగన్‌వాడీ టీచర్లు పరమేశ్వరి, సరిత, అంజమ్మ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ప్రొసీడింగ్ అందజేత



దామరగిద్ద: మండల కేంద్రంలోని కట్టమీది ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సీడీపీనిధుల నుంచి రూ. 5 లక్షలు మంజూరు చేశారు. కాగా గురువారం తన క్యాంప్ కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులను ప్రొసీడింగ్ పత్రాన్ని ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బసంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

కోస్గి: నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డితోపాటు కోస్గి, మద్దూర్, బొంరాస్‌పేట మండలాల బీఆర్‌ఎస్ మండల మాజీఅధ్యక్షుడు అన్న కిష్టప్ప గురువారం ఢిల్లీవేదికగా కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గె సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువాలు వేసి పార్టీలో చేర్చుకున్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో మండల బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు అన్న కిష్టప్ప, మద్దూర్ మాజీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి, బొంరాస్‌పేట మాజీ మండల అధ్యక్షుడు సీసీ వెంకటయ్యతోపాటు పలువురు ఉన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి



నారాయణపేట టౌన్: ఇటీవల రాష్ట్రంలో భారీవర్షాలకు నష్టపోయిన వరద బాధితులను ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేందరలో వరదబాధితులను ఆదుకోవడానికి విరాళాలు సేకరించినట్లు తెలిపారు. బాధితులకు తమవంతు సహకారం అందించాలని ప్రజలను కోరారు. ప్రజల ద్వారా అందిన రూ. 6,500లు సీపీఎం తరపున, రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ద్వారా విరాళాలుసేకరించి వారికి అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకలు అంజిలయ్యగౌడ్, బాలరాం, బాలప్ప, దస్తప్ప, కాశప్ప, బాలకృష్ణ, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

పంటనష్ట పరిహారం అందించాలి

దామరగిద్ద: టీడీపీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని కందెన్‌పల్లి, గట్‌రెడ్డిపల్లి, లింగారెడ్డిపల్లి తదితర గ్రామాల్లో టీడీపీ పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యక్షుడు రాములుయాదవ్, మండల అధ్యక్షుడు తిమ్మారెడ్డి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎడతెరిపిలేని వర్షానికి రైతులు సాగుచేసిన వివిధ పంటలు దెబ్బతిని రైతులకు నష్టంవాటిల్లిందని, వ్యవసాయ అధికారులు సర్వేచేయించి పంటనష్టపోయిన రైతులుపరిహారం అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో వీరన్నగౌడ్, నర్సప్ప, నాగప్ప, శ్యామప్ప పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

కోస్గి: రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ వినోద్ సూచించారు. గురువారం మండల పరిధిలోని పోలేపల్లి క్లస్టర్ పరిధిలోని అర్హులైన రైతులనుంచి దరఖాస్తులు తీసుకున్నారు. రైతులు కొత్త పాస్‌పుస్తకాలు పొంది ఉంటే ఆధార్‌కార్డు, పాస్‌బుక్ జిరాక్స్‌లతో ఆయాగ్రామాల ఏఈఓల దగ్గర ఈనెల 5వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం కొత్తరైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో క్లస్టర్ పరిధిలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాలను పెంచాలి



విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న హెచ్‌ఎం

నర్వ: విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పెంచాలని పెద్దకడ్మూర్ క్లస్టర్ హెచ్‌ఎం నర్సింహులు అన్నారు. గురువారం ఎల్లంపల్లిలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల సామర్థ్యాన్ని వీక్షించి మాట్లాడారు.. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేటట్లు బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.కలెక్టర్ ప్రత్యేక చొరవతో చేపట్టిన 45రోజుల కార్యక్రమం ద్వారా విద్యార్థులలో సామర్థ్యాలు మెరుగుపడాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందిస్తున్న ప్రిన్సిపాల్

మాగనూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్‌రావు ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మాగనూర్ కళాశాల ఒక వరంలాంటిందని అన్నారు. విద్యార్థులు కళాశాలో చదువుపై ప్రత్యేక దృష్టిసారించి మీ తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెడుతూ చదువులో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ రేణుక, రామస్వామి, ప్రదీప్, రమేష్, సిబ్బంది బాలకిష్టన్, వాబయ్య తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు టీకాలు వేయించుకోవాలి



పశువులకు గాలికుంటు టీకాలను వేస్తున్న సిబ్బంది

మాగనూర్: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వర్కూర్‌లో గురువారం పశువులకు ఉచితగాలికుంటు టీకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వెటర్నరీ అసిస్టెంట్ వినయ్ మాట్లాడుతూ.. పశువుల కాపరులు ముందు జాగ్రత్త చర్యగా వారి పశువులకు గాలికుంటు టీకాలను వేయించుకోవాలని కోరారు. పశువులకు రోగాలు ప్రబలకుండా చూసుకోసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నిర్మలమ్మ, వైస్‌ఎంపీపీ తిప్పయ్య, ఉపసర్పంచ్ కృష్ణయ్య, యశోద, మల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రహ్మణులను ఆదుకోవాలి



ఎల్లప్పకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న నాయకులు

మాగనూర్: నాయీబ్రహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని నాయీబ్రహ్మణుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాండు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఎల్లప్పకు సంఘం తరుపున 25 కేజీల బియ్యంతోపాటు నిత్యావసర సరకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి వారికి ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు రవి, అశోక్, రాజు, నర్సింహులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ సేవకమిటీ ఎన్నిక..

మరికల్: మండల నాయిబ్రాహ్మణ సేవ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా లక్ష్మన్న, అధ్యక్షుడిగా నర్సింహులు, ఉపాధ్యక్షుడిగా నరేష్, భాస్కర్, ప్రధాన కారదర్శిగా బీషన్న, వెంకట్‌రాములు, యూత్‌కమిటీ గౌరవ అధ్యక్షుడిగా శివకుమార్, అధ్యక్షుడిగా సునీల్, ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్, రమేష్, ప్రధానకార్యదర్శిగా నవీన్, కార్యదర్శిగా శ్రీకాంత్, భరత్‌లను ఎన్నుకున్నారు. రాష్ట్రనాయకులు అశోక్‌కుమార్ తెలిపారు.

కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం



కోస్గిలో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కోస్గి: కేసీఆర్ రైతులకు రుణమాఫీ ప్రకటించడంపై గురువారం స్థానిక శివాజీచౌరస్తాలో పాలమూర్-తాండూర్ ప్రధాన రహదారిపై నిర్వహించిన క్షీరాభిషేకంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని వ్యవసాయరంగ అభివృద్ధికి కేసీఆర్ చేస్తున్న కృషిని కొనియాడారు. ఎంపీపీ మధుకర్‌రావు, సాయిలు, జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, రాజేష్, హన్మంత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ భీంరెడ్డి, వేణుగోపాల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్యాసం రామకృష్ణ, వెంకట్, నర్సింహులు, ఎంపీటీసీ పోషప్ప, శ్రీను, బాలేష్ పాల్గొన్నారు.

కృష్ణా: రైతులకు రూ.లక్ష రుణమాఫీని ప్రకటించడంపై హర్షంవ్యక్తం చేస్తూ గురువారం మండలంలోని టైరోడ్డులో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరై మాట్లాడారు.. తమది ప్రజాప్రభుత్వమని, నిరంతరం రైతుల పక్షాన ఉండి వారి కష్టాలను తీర్చేందుకు కృషిచేస్తామని అన్నారు. విజప్పగౌడ, శివప్ప, మహాదేవ్, శంక్రప్ప, విజయగౌడ్, గజ్జి ఆంజనేయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

నారాయణపేట రూరల్: మండలంలోని కోటకొండలో 86వ రోజు నిరసన దీక్షలు కొనసాగాయి. గురువారం వివిధరాజకీయ పార్టీల నాయకులు దీక్షలో పాల్గొని మాట్లాడారు.. అన్ని అర్హతలు ఉన్న కోటకొండను మండలం చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. రాజకీయ లబ్ధికోసమే ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం తిరస్కరించిందని విమర్శించారు. శ్రీనివాసులు, రాము, యాదగిరి, కాశీనాథ్, చెన్నప్ప, ప్రవీణ్, వెంకట్రాములు, రమేష్, నారాయణ, కిష్టప్ప, తిప్పన్న, అబ్దుల్ పాల్గొన్నారు.

గొర్రెలను విక్రయించొద్దు

కోస్గి: అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసిన గొర్రెలను అమ్ముకోకుండా పోలీస్‌యంత్రాంగంచే ప్రత్యేక నిఘాపెట్టినట్లు ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మాధవరంలో అర్హులైన లబ్ధిదారులకు 24యూనిట్ల గొర్రెలను అందజేశారు. పంపిణీ చేసిన దానిలో ఒక గొర్రె అమ్మిన ఆ గ్రామంలో మిగితావారికి గొర్రెలను ఇచ్చే ప్రసక్తేలేదన్నారు. సర్పంచ్ పూణ్యశీల, విష్ణుకాంత్‌రెడ్డి, బీరప్ప, రామయ్య, బాలస్వామి పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థికసాయం



నర్వ: మండలంలోని లంకాల్ గ్రామానికి చెందిన 8మంది బాధితులకు మాజీ పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి గురువారం ఆర్థికసాయం అందించారు. గత ఐదేళ్లక్రితం హిటాచి దగ్ధం కేసులో కోర్టుచుట్టు తిరగలేక ఇబ్బందులు పడుతున్నవారు ఆర్థికసాయం అందించాలని కోరారన్నారు. ఈ సందర్భంగా రూ. 50వేలు ఆర్థికసాయంగా అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు శీలన్‌గౌడ్, అజిత్‌సింహారెడ్డి, విజయ్, రామన్‌గౌడ్, జనార్దన్ పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం



ధన్వాడ: మండల కేంద్రానికి చెందిన విద్యార్థి సుస్మిత ఎంబీబీఎస్ సీట్‌సాధించి మల్లారెడ్డిరెడ్డి కళాశాలలో చుదువుతుంది. తల్లిదండ్రులు ఆర్థికంగా లేకపోవడంతో చదువుకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకులు తిమ్మన్న, విజయలక్ష్మీ విద్యార్థి తండ్రి రామాంజనేయులుకు ఆర్థిక సాయం కింద రూ.21 వేలు అందజేశారు. పేదింటి విద్యార్థులు ఉన్నతచదువులు చదివి పేదలకుసాయం అందజేయాలన్నారు. కార్యక్రమంలో హన్మంతు, భూమిక తదితరులు పాల్గొన్నారు.

'నులి' నివారణ మాత్రల పంపిణీ



కొస్గిలో అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న సిబ్బంది

నారాయణపేట రూరల్: జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్నిప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని 1 -19ఏళ్ల వయస్సు కల్గిన విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది మాట్లాడుతూ.. పోషకాహారలోపం, రక్తహీనతల నుంచి విముక్తి కలుగుతుందని, శారీరక పెరుగుదల, మానసిక అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు జనార్దన్ రెడ్డి, శేర్‌కృష్ణారెడ్డి, కనకప్ప, శంకర్‌నాయక్, డీఎస్‌ఓ భానుప్రకాష్, డాక్టర్ శృతి, సూపర్‌వైజర్ ప్రభావతి, ఏఎన్‌ఎం లక్ష్మీదేవి పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని గురువారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నూలిపురుగు నివారణపై ఆశావర్కర్లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నూలిపురుగు నివారణ మాత్రలు వేశారు. డాక్టర్ రాఘవేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గోపాల్, బస్వరాజ్ పాల్గొన్నారు.

కోస్గి: జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక ముశ్రీఫా ప్రాథమిక పాఠశాలలో వైద్యసిబ్బంది విద్యార్థులకు పంపిణీ చేశారు. 1 -19 వయస్సుకల్గిన వారు మాత్రలను తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో మధ్యాహ్నభోజనం తర్వాత రెండు సంవత్సరాల వయస్సువరకు ఉన్న పిల్లలకు సగం మాత్ర, ఆపై ఉన్న వారందరికీ ఒక మాత్రచొప్పున వేయించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయబృందం, వైద్యసిబ్బంది, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

మాగనూర్: అల్బెండజోల్ మాత్రలుతీసుకొని నులిపురుగుల నుంచి రక్షణ పొందాలని మండలవైద్యాధికారి వెంకటరమణ అన్నారు. గురువారం మండలంలోని పాఠశాల విద్యార్థులకు నులిపుగులనివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 19సంవత్సరాలలోపు వయస్సుకలిగిన ప్రతి ఒక్కరూ నివారణ మాత్రలు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రిసిబ్బంది, ఆశకార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్: పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నులిపురుగుల మాత్రలను వార్డు కౌన్సిలర్ జోన్నలఅనిత వేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ.. 1 నుంచి 19సంవత్సరాల పిల్లలు నులిపురుగు మాత్రలు కచ్చితంగా వేయించేలా తల్లిదండ్రుల బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం సరస్వతీ, శివమ్మ, మమత పాల్గొన్నారు. అదేవిధంగా ప్రీ స్కూల్ అంగన్‌వాడీలో నులిపురుగు దినోత్సవాల్లో భాగంగా గురువారం 18, 19వ వార్డు కౌన్సిలర్లు సరితా, గురులింగప్ప నులిపురుగు నివారణ మా త్రలు వేశారు. సతీష్ గౌడ్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మక్తల్: జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని కర్ని, అనుగొండ, దాసర్‌దొడ్డి, పంచలింగాల, మాద్వార్, తదితర గ్రామాల్లో పాఠశాల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు గ్రామ సర్పంచ్ అక్రమ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, భీంరెడ్డి, సర్పంచ్‌అక్రమ్, గడ్డం రమేష్, ఎంపీటీసీలు పద్మ, తిమ్మప్ప పాల్గొన్నారు.

ఊట్కూర్: మండలంలోని అన్నిపాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గురుకుల పాఠశాల, కేజీబీవీ తదితర పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, డాక్టర్ హబీబ్, హెచ్‌ఎం సురేశ్, వైద్యసిబ్బంది మణిమాల, విజయుకుమార్, ఏఎన్‌ఎం కవిత, సుజాత, చిట్టెమ్మ, సురేశ్ పాల్గొన్నారు.